RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం
www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 355 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14 శుక్రవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్

## బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ



హైదరాబాద్, మార్చి 13(నగరనిజం) : తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ సస్పెన్షన్ వేటు వేశారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఆయన సస్పెండైనట్లు స్పీకర్ ప్రకటించారు.

### సభలో గందరగోళం

సభలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జగదీష్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అంటూ జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించడంతో సభలో గందరగోళం ఏర్పడింది.



### ప్రతిస్పందనలు

ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, "సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. స్పీకర్‌ను అవమానించకుండా ప్రతిఒక్కరూ గౌరవం చూపాలి," అని అన్నారు. అదే విధంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "ఈ వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలి. అప్పటి వరకు జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయాలి," అని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, "సభలో సభ్యుడు మాట్లాడిన భాష చాలా అవమానకరం. ఒక దళిత నేత స్పీకర్‌గా ఉండటాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. జగదీష్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నాం," అని అన్నారు.



### గత ఘటనలతో పోలిక

ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "గతంలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారు. పార్లమెంట్‌లో కూడా టీఎంసీ సభ్యుడిని ప్రవర్తన సరిగా లేకపోవడంతో సస్పెండ్ చేశారు. ఇప్పుడు కూడా ఇదే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి," అని అభిప్రాయపడ్డారు.

### సభ వెలుపల ఉద్రిక్తత

సభ నుంచి సస్పెండ్ అయిన అనంతరం జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చొన్నారు. అసెంబ్లీ ప్రాంగణం నుంచి వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దీనికి తీవ్ర వ్యతిరేకత తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు కూడా ఈ వ్యవహారంపై చీఫ్ మార్షల్‌తో వాగ్వాదానికి దిగారు. ఏ నిబంధన ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని ప్రశ్నించారు. దీంతో అసెంబ్లీ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది.తెలంగాణ అసెంబ్లీలో జరిగిన ఈ పరిణామం బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బగా మారింది. సభా మర్యాదల్ని కాపాడేందుకు స్పీకర్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా పెనుదుమారం రేపుతోంది. ఇది రాష్ట్ర రాజకీయాలలో మరింత చర్చనీయాంశంగా మారనుంది.



## నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ గౌతమ్ ఆదేశం



మేడ్చల్/నిజాంపేట్, 13 మార్చి (నగరనిజం) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ఆఫీసర్లతో సమావేశమై, ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ప్రక్రియ గురించి సమీక్షించారు.ఈ సమీక్షలో మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలను అనుసరించి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయాలని, రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా క్రమబద్ధీకరణ కాపీలు త్వరగా అందించాలన్నారు. ఈ విధానంతో ప్రజల్లో నమ్మకం పెరిగి, మిగిలిన దరఖాస్తుదారులు కూడా రుసుము చెల్లించేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి వార్డు ఆఫీసర్లు తమ పరిధిలోని అప్లికేషన్లను క్రమబద్ధంగా మ్యాపింగ్ చేసి, నిర్ణీత గడువులో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా, ఈ నెల 31లోగా రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25% రాయితీ అందించనున్నట్లు గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి వార్డు అధికారులు ప్రజలకు పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు.మున్సిపల్ అధికారులపై పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే ప్రతి రోజు పురోగతిని సమీక్షించి, పెండింగ్ దరఖాస్తులపై తగిన కారణాలను తెలపాలని ఆదేశించారు.అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ హెల్ప్ డెస్క్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.సాంకేతిక సమస్యలను అధిగమిస్తూ అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, అలాగే ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ విధానం అమలుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అదనంగా, ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ, బాచుపల్లి మండల రెవెన్యూ అధికారి ఫూల్ సింగ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సభలో తీవ్ర వాగ్వాదం



హైదరాబాద్, మార్చి 13(నగరనిజం) : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సభలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.



### సభలో హాట్ డిబేట్ :

సభ అందరిదని, అందరికీ సమాన హక్కులున్నాయని పేర్కొంటూ, "ఈ సభ మీ సొంతం కాదు" అంటూ జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ సభ్యుల తీవ్ర అభ్యంతరానికి గురయ్యాయి. స్పీకర్ అధికారాల గురించి మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, కానీ ముందు సభా సంప్రదాయాలు, సభ్యుల హక్కులపై స్పష్టత రావాలని ఆయన డిమాండ్ చేశారు.

### క్షమాపణ డిమాండ్ :

జగదీశ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాల్సిందేనని మంత్రి శ్రీధర్ బాబు కఠినంగా డిమాండ్ చేశారు. జగదీశ్ రెడ్డి అహంకారంతో మాట్లాడొద్దని, అతనితో పాటు బీఆర్ఎస్ పార్టీ కూడా క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

### హరీశ్ రావు స్పందన :

ఈ వివాదంపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ, సభలో సమాన హక్కులున్నాయనడంలో తప్పేమీ లేదని స్పష్టం చేశారు. సభ ఏకపక్షంగా ఏ పార్టీకి చెందినది కాదని స్పష్టం చేశారు.

### సభ వాయిదా :

సభలో మళ్లీ క్రమశిక్షణ నెలకొల్పే ప్రయత్నాలు విఫలమవడంతో చివరకు సభను వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఈ నెల 22న చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాల్సిందిగా

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం



హైదరాబాద్/నగరనిజం : లోక్‌సభ నియోజకవర్గాల డీలిమిటేషన్ సరైన విధానాలు లేకుండా చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దురుద్దేశ పూర్వకంగా చేపడుతున్న డీలిమిటేషన్ ఎత్తుగడకు వ్యతిరేకంగా అవసరమైతే జాతీయ స్థాయిలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.తమిళనాడు మంత్రి టి.కె.నెహ్రూ ఆధ్వర్యంలో ఎంపీలు, ఇతర నేతలతో కూడిన డీఎంకే ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని ఢిల్లీలో కలుసుకుని, ఈ నెల 22న చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది సహా ఇతర రాష్ట్రాలకు కలిగే నష్టంపై చర్చించడంతో పాటు, కేంద్రం కుట్రలను నిలువరించేలా తదుపరి కార్యాచరణ తీసుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అభినందిస్తూ, పార్టీ హైకమాండ్ అనుమతి తీసుకుని ఈ నెల 22న చెన్నై వేదికగా జరగబోయే సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.దేశ ప్రగతిలో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయాలని భావిస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు, దేశ సమైక్యతను, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకోవడానికి అవసరమైతే జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ డీలిమిటేషన్ అంశంపై చర్చించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానా రెడ్డి సారథ్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలతో పాటు పౌర సమాజం ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించి, కేంద్రానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరు స్పందించి, ఈ వివాదాస్పద అంశంపై సమగ్ర చర్చ జరపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి







హైదరాబాద్/నగరనిజం : అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అకారణంగా సస్పెండ్ చేయడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఈ చర్యపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ పెద్దఎత్తున నిరసనలు చేపట్టింది.మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అసెంబ్లీలో నిరసన తెలపే అవకాశం లేకపోవడంతో, జగదీశ్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నేతలు బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం ముందు ధర్నాకు దిగారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, మధుసూదన చారి, గోరటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళనలు నిర్వహించాయి. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా అభివర్ణిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ప్రజల తరఫున శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తీరును ప్రశ్నిస్తుందనే భయంతోనే జగదీశ్ రెడ్డి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారు," అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను ఖండిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతృత్వ పోకడలపై నిరసనగా శుక్రవారం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

14 శుక్రవారం,మార్చి,2025

## ఎమ్మెల్సీ కవితక్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 13 నగర నిజం తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు,తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముద్దుల తనయ ఎమ్మెల్సీ కవితకి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మంత్రోనిపల్లి గ్రామంలో ఎండిపోతున్న వరి పంటలు

- ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి





నారాయణపేట, మార్చు 13, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోన్పల్లి గ్రామంలో చేసిన వరి పంటలకు సకాలంలో సాగునీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వరి పంటలను చివరకు పశువులకు మేతగా వదిలిపెట్టడం జరిగింది. ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎం.నర్సింలు గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిచేను వరి పంట ఎండిపోవడం జరిగింది. దాదాపు 2 ఎకరాలు వరి పంట సాగు చేయడం జరిగింది. సకాలంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల 2 బోర్లు బందైపోయాయి. సాగుచేసిన వరి పంట ఇంకొక 15 రోజుల్లో వరి పంట చేతుకొచ్చేది ఒక ఎకరానికి ఖర్చు రూ,30000 ఖర్చు అయినది. మూడు ఎకరాములకు రూ,70000 రూపాయలు ఖర్చు అయినది. కావున వరి పంట మొత్తం ప్రస్తుతం సాగునీరు లేక ఎండిపోయేది. మాకు మా పంటను చూసి ధన్వాడ మండల వ్యవసాయ శాఖ అధికారులు, నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు మాకు పంట లను పరిశీలించి నష్టపరిహారం మంజూరు చేయాలని, ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## యువ నాయకుడు అన్నారం నరసింహ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 13 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామం మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కన్హా శాంతివనం ఆశ్రమంలో చేగుర్ యువ నాయకుడు అన్నారం నరసింహ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బి సతీష్ గౌడ్, చిర్ర నరసింహ, బండి రమేష్, ఎం జగన్ గౌడ్, ఎం రాఘవేందర్ గౌడ్, ఎం మురళి గౌడ్, పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతంను సద్వినియోగం చేసుకోవాలి

- ఈనెల మార్చ్ 31 లోపు చెల్లించాలి
- మరికల్ మండల ఎంపీడీవో కొండన్న



నారాయణపేట మార్చి 13,( నగర నిజం ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ 25% ను సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండల ఎంపీడీవో కొండన్న, మరికల్ మండల ఎం పి ఓ పావని లు కోరారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ రుసుముపై అఖిలపక్ష పార్టీల వ్యాపారస్తుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బంపర్ ఆఫర్ ఎల్ఆర్ఎస్ 25% రుసుమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో మరికల్ మండలంలోని వివిధ పార్టీల నాయకులు మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో స్వయం పరిపాలన దినోత్సవం



నారాయణపేట,మార్చి 13, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇబ్రహీంపట్నం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా ఈ ఒక్కరోజు ఉపాధ్యాయుల అవతారం ఎత్తి తోటి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా పీఈటీలుగా,మారిన చిట్టిపొట్టి చిన్నారులు ఈరోజు మాకు అంకితమంటూ తమ రోజువారీ పాఠశాల కార్యక్రమాలను తమదైన శైలిలో నిర్వహించారు. విద్యార్థులు చేసిన ఈ సందడి విద్యార్థుల తల్లిదండ్రులు, చూపరులను ఆకట్టుకుంది. సాంకేతికత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు. తదిరులు పాల్గొన్నారు.

## శివగంగ కాలనీలో పార్కు స్థలం కబ్జాపై హైడ్రా అధికారుల తనిఖీ



హైదరాబాద్/నగర నిజం : మన్సూరాబాద్ డివిజనన్ లోని పార్కు స్థలంపై అక్రమ కబ్జా జరిగిందన్న ఫిర్యాదుతో హైడ్రా అధికారులు గురువారం నాడు శివగంగ కాలనికి విచ్చేశారు. కాలనీ అధ్యక్షుడు తొంట బాబు వెల్లడించిన వివరాల ప్రకారం, శివం హిల్స్ కాలనీవాసి చంద్రా రెడ్డి సుమారు 153 గజాల స్థలాన్ని కబ్జా చేసినట్లు కాలనీవాసులు అధికారులకు తెలియజేశారు. హైడ్రా అధికారుల ముందు చంద్రా రెడ్డి కబ్జా చేసిన విషయం ఒప్పుకున్నాడు. అయితే, ఇదే అంశంపై గతంలో జోనల్ కమిషనర్, హయత్ నగర్ పోలీస్ స్టేషన్, ప్రజావాణి వంటి విభాగాల్లో ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆరోపించారు. కబ్జా భూమి విలువ కోటి రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, శివగంగ కాలనీ పేరు ఉపయోగించి లెటర్ ప్యాడ్లు తయారు చేసి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని చంద్రా రెడ్డిపై కాలనీవాసులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ తనిఖీ సందర్భంగా కాలనీ ఉపాధ్యక్షుడు నకిరేకంటి వెంకటేష్ గౌడ్, సెక్రటరీ సతీష్ రెడ్డి, దుర్గం నరసింహ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

- హెూలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి.
- యువత లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో, కుంటల్లో, నదిలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.
- నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 13, ( నగర నిజం):హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హెూలీ పండుగ సంబంధించి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి భద్రతపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతు... ముందుగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది కి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. హెూలీ పండుగ మరియు రంజాన్ మాసం ఉన్నందున మత పెద్దలతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ప్రజలంతా శాంతి యుతంగా, మతసామరస్యంగా తమ పండుగలు జరుపుకోనెల చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడదు, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని అక్కడ అవసరమైతే బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి యువత మానుకోవాలని సూచించారు. ప్రధాన చౌరస్తాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాంతాలలో, ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులక ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

**● రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలి**

నారాయణపేట జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని అవసరమైన, రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఆయా చోట సైన్ బోర్డ్స్ ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్స్, బొల్లడ్స్, బ్యారికేట్స్ ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు. అలాగే ప్రజలకు రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే పరిణామాల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణ గురించి జిల్లా పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. అలాగే జిల్లా పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు ఎస్బిఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం అధ్వానం కంపుకొడుతున్న గ్రామాలు

- ప్రత్యేక అధికారుల పాలనలో పడకేస్తున్న పారిశుధ్యం
- దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ చేసే నాధుడే కరువు




జీతాలు లేక గ్రామపంచాయతీ ముందు కూర్చున్న సిబ్బంది



ట్రాక్టర్ మరమ్మతులకు డబ్బులు లేక నిలిచిపోయిన దృశ్యం



గ్రామానికి వెళ్లే ప్రధాన దారి పక్కనే దర్శనమిస్తున్న చెత్తకుప్పలు



నూతన్ కల్ గ్రామంలో ప్రధాన కూడలి వద్ద చెత్తకుప్పల దృశ్యం



ట్రాక్టర్ డీజిల్ కు డబ్బులు లేక చెత్తను తగలబెడుతున్న దృశ్యం

మేడ్చల్ మార్చ్ 13 (నగర నిజం) మేడ్చల్ మండల పరిధిలోని స్వచ్ఛమైన పల్లెలు సైతం అపారిశుధ్యంతో కంపు కొడుతున్నాయి. గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే గుట్టలుగా పేరుకు పోయింది. మరికొన్ని గ్రామాల్లో రహదారులే డంపింగ్ యార్డులుగా మారిపోయా యి. మురుగుసైతం రహదారులపై పారడంతో గ్రామాల్లో అనారోగ్య వాతావరణం నెలకొంది. ఈ సమస్యను అధిగమించేందుకు గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామంలో డంపింగ్ యా ర్డులు నిర్మించారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నాయి. మేడ్చల్ మండలంలో ప్రధానంగా, నూతన్ కల్,లింగాపూర్, శ్రీరంగవరం, బండ మాదారం, కొనాయిపల్లి,మైసిరెడ్డిపల్లి,తదితర గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడిక్కడ చెత్త పేరుకుపోవడంతో దోమలు ఉధృతంగా పెరిగి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దోమల నిర్మూలనకు ఫాంగింగ్ చేయాల్సి ఉన్నా ఎక్కడా చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు చాలా వరకు మూలనపడ్డాయి. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో రహదారులే డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే దోమల బెడద క్రమేపీ పెరుగుతోంది. దీంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటు రోగాల భారిన పడుతున్నారు. కాలనీలో వేసిన చెత్త కుప్పలను పరిశుధ్య కార్మికులు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉంది. ప్రధాన కూడలిలలో వారాలు తరబడి చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి అంతంత మాత్రంగానే నిర్లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది వదిలేస్తున్నారు. రోడ్డుపై చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి డంపింగ్ యార్డ్ కు తరలించిన దాఖలు లేవు. పలు గ్రామాలకు ప్రత్యేక అధికారి ఎంపీడీవో కావటం విశేషం. ఈ గ్రామాలలో ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శులు సమయం కేటాయించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**● చేత్త సేకరణ ట్రాక్టర్ల డీజిల్ కు డబ్బులు లేవు**

గత ప్రభుత్వం చెత్త సేకరణ తో పాటు గ్రామాలలోని పలు పనులకు ఉపయోగపడేలా ఉంటాయని ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ని కొనుగోలు చేసింది అది అలా ఉంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆ ట్రాక్టర్లకు డిజిల్ తోపాటు మరమ్మతులు చేయించలేక మూలన పడేశారు కొన్ని గ్రామపంచాయతీలలో దీనివల్ల గ్రామాలలో ఎక్కడ చెత్త అక్కడే నిలిచిపోయి కంపు కొడుతుంది ఇట్టి విషయంలో వెంటనే అధికారులు స్పందించి ట్రాక్టర్లకు మరమతులు చేయించి డీజీల్ కు డబ్బులు మంజూరు అయ్యేవిధంగా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు .

**● మా గోడును ఎవరికి చెప్పుకోవాలి: పారిశుధ్య కార్మికులు**

అసలే చాలీచాలని జీతాలు ఆ జీతాలు సైతం లేక నాలుగు నుంచి ఐదు నెలలు కావస్తుంది కుటుంబాన్ని ఎలా పోషించుకుంటూ గ్రామంలో పారిశుధ్య పనులను చేయాలి అని పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీలా ముందే బయటాయిస్తున్నారు పలువురు అధికారులు వచ్చి రేపు మాపో జీతాలు వస్తాయంటూ బుఖాయిస్తూ నాలుగు ఐదు నెలలు ముందుకు జరిపారని తక్షణమే జీతాలు చెల్లించకపోతే పూర్తిగా పనులు మానేస్తామని వాపోయారు.

# ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్




నారాయణపేట,మార్చి 13, ( నగర నిజం ):రానున్న తీవ్ర ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ విసి హాల్లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు ప్రయాణాలలో త్రాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండి సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు వృద్ధులు గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఉపయోగించాలని నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారు చేసిన పానీయాలు కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు వంటి అధిక నీటి పరిమాణం గల సీజనల్ పండ్లు కూరగాయలు తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని తలను కప్పుకోవాలని సూర్య రష్మి తగలకుండా గొడుగు టోపీ టవల్ వాడాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు. కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్మికులు నేరుగా సూర్య రష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్మికులకు కూలీలకు షెడ్డు ఏరియాలో ఏర్పాటు చేయాలన్నారు. మీ ఇంటిని చల్లగా ఉంచండి షెటర్లు లేదా చలువ పందిల్ల ను ఉపయోగించండి. రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట దిగువ అంతస్తుల లో ఉండడానికి ప్రయత్నించాలని శరీరాన్ని చల్లబరచటానికి ఫ్యాన్, తడి బట్టలను ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు ఎండలో బయటకు రాకూడదనీ ఇలాంటి జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల, డి. ఎం. హచ్. ఓ. సౌభాగ్య లక్ష్మి తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి గ్యార మల్లేష్



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకుడు గ్యార మల్లేష్

హైదరాబాద్,మార్చి 13(నగర నిజం) : పిల్లల చదువులు, వైద్య ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడిపోతున్నాయని, కొందరు తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకుడు గ్యార మల్లేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వాల బాధ్యత ఏమిటని ప్రశ్నించిన ఆయన, పాలకులు మరియు ప్రతిపక్షాలు కుల, మత రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చి, పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు తీసుకోవడం మరిచిపోయారని విమర్శించారు.

- ప్రజల సంక్షేమానికి ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు
- మల్లేష్ పలు కీలక సూచనలు చేశారు:
- ప్రభుత్వ విద్యా మరియు వైద్య రంగాలను బలోపేతం చేయాలి.
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి.
- గ్రామాల్లోనే పరిశ్రమలను అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలి.
- వలసల సమస్యను తగ్గించేందుకు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి.

స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కఠినమైన చట్టాలు తీసుకురావాలి....తెలంగాణలో ఆర్థిక సంక్షోభం తలెత్తే ప్రమాదం..ప్రస్తుత విధానాలు మారకపోతే, శ్రీలంక మాదిరిగా తెలంగాణ కూడా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని మల్లేష్ హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుండి వలస కూలీల వస్తుండటంతో స్థానికులకు ఉపాధి దొరకడం కష్టమైందని, ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ ఆస్తులను అమ్ముకుంటూ మరింత కష్టాల్లో పడుతున్నాయని చెప్పారు.ప్రభుత్వాలు ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజల ఆగ్రహానికి పాలకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని గ్యార మల్లేష్ హెచ్చరించారు.

# వృద్ధులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

● రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి



చౌటుప్పల్ మార్చ్ 13 (నగర నిజం) : వృద్ధులకు స్వచ్ఛందంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు లోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో గల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంచార వైద్య వాహనంతో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వృద్ధుల కోసం తమ సంచార వాహనంతో సుమారు 120 వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు, మందులు అందజేసినట్లు వివరించారు. ఇది గ్రామీణ నిరుపేద వృద్ధులకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ, డాక్టర్ వై.అనిల్ రెడ్డి రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఈసీజీ తీసి, మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ చైర్మన్ డివి సురేష్ కుమార్, ట్రస్టీ ఆర్. స్వర్ణలత, అడ్వైజర్ ఎస్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా జిల్లా వైస్ చైర్మన్ దిడ్డీ బాలాజీ, డైరెక్టర్లు పి శ్రీనివాస్ రెడ్డి, కే ప్రభాకర్ రెడ్డి , జంపాల అంజయ్య,ఎస్ ఎన్ చారి, వృద్ధాశ్రమ మేనేజర్ ఐ పద్మ, సిస్టర్ వెంకమ్మ, లావణ్య, స్వచ్ఛంద సేవకులు ఎస్పి ఉపేందర్, స్పందన, రేణుక, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చాలని మున్సిపల్ కమిషనర్ వినతి



చౌటుప్పల్ మార్చ్ (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 17, 18 వ వార్డు ల్లో ఏర్పడ్డ నీటి కొరత తీర్చాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగినది.కాలనీలో వారం రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, దీనివల్ల నీరు సరిపోవటం లేదని, టాంకర్లను పెంచి మరింత నీటి సరఫరా చేయాలని విన్నవించగా మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు యాదయ్య చారి, పబ్బు రవీందర్ గౌడ్ ,కొండే నరసింహ, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్ రెడ్డి, చీరిక దామోదర్ రెడ్డి, పబ్బు వినోద్ గౌడ్, సప్పిడి హరీష్ రెడ్డి, కరెంటోతు సోను నాయక్, నర్సం శెట్టి రామకృష్ణ, సుభాష్, కొల్లి రామారావు, కృష్ణ, సప్పిడి వజ్రమ్మ, కురుమిద్దె నవ్య, మాధవుని వజ్రమ్మ, సబితా, జ్యోతి సరిత తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగినది.

# గ్రామగ్రామాన టాస్కా సభ్యత్వాల సేకరణ

● టాస్కా మండల అధ్యక్షుడు జయమోహనా చార్య



యాదగిరిగుట్ట మార్చి 13 (నగరనిజం న్యూస్ ) : వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చట్టాలు చేసినా వాటిపై అవగాహన లేకపోవడం వల్ల వయోధికులు అన్యాయానికి నిరాదరణకు గురి అవుతున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ( టాస్కా) యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు ముడుంబై జయమోహ నా చార్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అతి త్వరలో తమ సంఘం నాయకులు మండలం లోని గ్రామగ్రామానికి వెళ్లి వృద్ధులలో అవగాహన కల్పించి సభ్యత్వాలు సేకరించి గ్రామ యూనిట్లు ఏర్పాటు చేయదలచా మని అన్నారు. గురువారం జరిగిన మండల కమిటీ నెలవారీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

**వృద్ధుల సంక్షేమ భవనానికి స్థల సేకరణ**

మండల కేంద్రమైన యాదగిరిగుట్ట లో వృద్ధుల సంక్షేమ భవన నిర్మాణ నిమిత్తం స్థలం కేటాయించవలసిందిగా జయమోహన చార్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ను కలిసి స్థల సేకరణ కు సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా విజ్ఞాపన పత్రం సమర్పిస్తామన్నారు. ఈ నెలవారీ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి, ఉపాధ్యక్షుడు కలకుంట్ల బాల్ నర్సయ్య గౌడ్, కోశాధికారి గంగసాని రామారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోల ఆంజనేయులు, జిల్లా కో ఆర్డినేటర్ రాగి సహదేవ్, సహాయ కార్యదర్శి సరాఫ్ బాలకిషన్, కార్య నిర్వాహక సభ్యులు పులగం బాలరాజు,ఎరుకల స్వామి గౌడ్, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, సలహాదారులు వంగపల్లి మల్లేశం, గంగసాని హనుమంతరావు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో

● కొండాపూర్ లో నర్సరీ కేంద్రాల పరిశీలన



నారాయణపేట, మార్చి 13, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని ఆకుమర్రి తండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని ధన్వాడ ఉబెర్ ఎంపీడీవో సాయిప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని నాణ్యతగా చేపట్టాలన్నారు. అదేవిధంగా ధన్వాడ మండల పరిధిలోని నర్సరీ కేంద్రాలను ధన్వాడ మండలం ఎంపీడీవో ఆకస్మితంగా పరిశీలించారు. వేసవికాలంలో నర్సరీ కేంద్రాల లో మొక్కలకు సకాలంలో నీరు అందే విధంగా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆయన ఆదేశించారు. నర్సరీ కేంద్రాలలో మొక్కలు ఎండిపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎంపీడీవో వెంట మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రూపాయి చిహ్నాన్ని తమిళ లిపితో భర్తీ చేసినందుకు స్టాలిన్ చర్యలను ఖండించిన బిజెపి

● తమిళనాడు ప్రభుత్వం వి దేశ వ్యతిరేక ఎజెండాతో నడిచే విభజన రాజకీయాలు

తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వి సుభాష్



హైదరాబాద్, మార్చి 13 (నగరనిజం న్యూస్) : 2025–26 బడ్జెట్ లోగోలో సార్వత్రికంగా గుర్తింపు పొందిన రూపాయి చిహ్నం "?" స్థానంలో తమిళ లిపి "రూ"తో భర్తీ చేయాలనే తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీవ్రంగా ఖండించింది.ఈ మేరకు బిజెపి అధికార ప్రతినిధి మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి. సుభాష్ ఈ చర్యను నేడొక ప్రకటనలో డిఎంకె హిందీ వ్యతిరేక మరియు దేశ వ్యతిరేక ఎజెండాతో నడిచే విభజన రాజకీయాల యొక్క అనవసరమైన చర్యగా అభివర్ణించారు.తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌ను అసలు కరెన్సీపై రూపాయి చిహ్నాన్ని మార్చడానికి సుభాష్ ధైర్యం చేస్తారా అని ప్రశ్నించారు. "డిఎంకెకు సొంత కరెన్సీ కావాలా? ఇది ఎలాంటి రాజకీయం? జాతీయ ఐక్యత మరియు వలసవాద యుగం మనస్తత్వాలకు ప్రాధాన్యత పట్ల ఈ స్పష్టమైన నిర్లక్ష్యం ఆమోదయోగ్యం కాదు" అని ఆయన అన్నారు.తమిళనాడు మరియు భారతదేశం అంతటా తమిళేతర మాట్లాడేవారికి ప్రయోజనం చేకూర్చేలా మూడు భాషల సూత్రాన్ని రూపొందించామని సుభాష్ నొక్కిచెప్పారు. లక్షలాది మంది మాట్లాడే ఇంగ్లీష్ లేదా హిందీ నేర్చుకోవడానికి విద్యార్థులకు ఎంపిక ఇవ్వడాన్ని రాజకీయం చేయకూడదని ఆయన వాదించారు. తమిళనాడు ప్రభుత్వం హిందీని వ్యతిరేకించడం భాషా సామరస్యాన్ని అగౌరవపరుస్తుంది మరియు జాతీయ సమగ్రతను దెబ్బతీస్తుందని ఆయన విమర్శించారు. డీఎంకే విభజన రాజకీయాలతో విసిగిపోయిన తమిళనాడు ప్రజలు రాబోయే రాష్ట్ర ఎన్నికలలో బ్యాలెట్ బాక్స్ వద్ద అద్భుతమైన తీర్పు ఇస్తారని ఆయన హెచ్చరించారు. "ఈ నమ్మకద్రోహ చర్యతో స్టాలిన్ అన్ని పరిమితులను దాటారు. తమిళనాడు భారతదేశంలో అంతర్భాగం, మరియు డీఎంకే దీనిని వేరే విధంగా పరిగణించకూడదు" అని సుభాష్ నొక్కి చెప్పారు.ఈ చర్యను బీజేపీ ఖండిస్తూ, దేశంలో అసమ్మతిని విత్తడానికి చేసే ఇటువంటి ప్రయత్నాలను

# పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 40వేలరూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

● బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్



యాదాద్రి భువనగిరి మార్చ్ 13 (నగరనిజం న్యూస్)పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 40,000రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు అసెంబ్లీ పరిధిలోని యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం మాసాయిపేట మల్లాపురం గ్రామాలలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంలో ఎండిపోయిన పంటలను వాటి రైతులని పరామర్శించారు. నాలుగు ఎకరాలు 5 ఎకరాలు మూడు ఎకరాలు చిన్న కారు సన్నకారు రైతులు పంటలకు నీరందిస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ మేరకు పంటలు వేసున్నారని తెలిపారు.కానీ బోర్లు పూర్తిగా ఎండిపోయాయని,చెరువులలో నీరు లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయని జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నింపకుండా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెరువులు నింపుతామని ఇచ్చిన హామీ గంగలో కలిసిందని విమర్శించారు. కాని ఈరోజు వరకు ఏ చెరులు నింపకుండా గంధ మల్ల రిజర్వాయర్ చెరువు అలానే ఉన్నదన్నారు. కరువు విలయతాండం చేస్తున్నదని,పశువులకు మేత లేక అల్లాడుపోయే పరిస్థితి ఏర్పడ్డదన్నారు పంటలు ఎండిపోయిన రైతులు ఎకరానికి 40,000 ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు, గుంటిపల్లి మహేశ్వరి, సత్యం, కిసాన్ మార్చా మండలాధ్యక్షులు నర్సింలు, రచ్చ శ్రేనివాస్,యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షులు ప్రవీణ్,అచ్చుయ్య, చంద్రమోహన్,ప్రవీణ్ రెడ్డి, మంగు నర్సింగ్ రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సుందరకాండ చిరు పుస్తక ఆవిష్కరణ



ఖమ్మం : మార్చి13, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం నగరంలో 56 డివిజన్ స్థానిక విజయనగర్ లో వేంచేసి ఉన్న శిరిడి సాయిబాబా మందిరం లో గురువారం మందిర చైర్మన్ మరియు వాస్తు రత్న డాక్టర్ ఫణిభట్ల రాజ లింగయ్య సిద్ధాంతి జన్మదిన వేడుకలు సందర్భంగా వారిచే రచించబడిన సుందరకాండ చిరు పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేంద్ర రావు , పుర ప్రముఖులు , మందిర సభ్యులు డిప్యూటీ చైర్మన్ బుద్ధా రామకృష్ణ , సెక్రెటరీ పెంట్యాల వెంకటనరసయ్య , జాయింట్ సెక్రెటరీ చంద్ర వీరభద్రరావు , కవులూరి అప్పారావు , సభ్యులు కృష్ణయ్య , దొడ్డా నరసింహారావు , భూక్యా భిక్షపతి లు హాజరై అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .

నగరనిజం

14 శుక్రవారం,మార్చి,2025

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష స్టేషనరీ అందజేసిన మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్





మీర్ పేట్, మార్చి 13(నగర నిజం): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ తన స్వంత ఖర్చుతో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్, ఇతర స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు ఈ సహాయాన్ని పొందారు.ఈ కార్యక్రమానికి తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్, సిద్దాల పద్మా అంజయ్య, లయన్స్ క్లబ్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ నాయకులు జెటావత్ శ్రీనివాస్ నాయక్, దయానంద్ ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బలరామ్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య చాలా ముఖ్యమైనదని, ఈ తరహా కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.అదేవిధంగా, శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ చైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప పదవ తరగతిలో టాప్ 10 ర్యాంకు పొందిన విద్యార్థులకు ఉచితంగా కళాశాల విద్య అందిస్తామని ప్రకటించారు. అలాగే, టాప్ 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, లయన్స్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తు పై వారి పట్టుదల పెంచేలా ప్రేరణను అందించింది.

# ఓ మాజీ మంత్రి పిఆర్‌ఓను జిల్లా అధ్యక్షుడిగా చేయడమేంటి

- జిల్లా కమిటీని రద్దు చేయకపోతే త్వరలోనే తమ కార్యాచరణను ప్రకటిస్తాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిపై విరుచుకుపడ్డ సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి,



మహేశ్వరం ,మార్చ్ 13 (నగరనిజం) : రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన ఓ మాజీ మంత్రి పిఆర్ఓ ను టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడం సరైన పద్ధతి కాదని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి తీవ్రంగా మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే సంఘానికి చెందిన జిల్లా జర్నలిస్టుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి ఒంటెద్దు పోకడతో జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులు గ్రూపులుగా విభజించి పాలించే పరిస్థితి నెలకొందని వారు ఆరోపించారు. రాష్ట్రస్థాయి నాయకులకు వాస్తవాలు తెలియకుండా పక్కదారి పట్టించాడని ఆయన విమర్శించారు. శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులను తనకు అనుకూలంగా ఉన్న వారిని సంఘంలో నియమించుకొని తన వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉన్నవారిని కమిటీలో నియమించాడని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. సంఘంలో సంవత్సరాల తరబడి పని చేసిన సీనియర్ జర్నలిస్టులను పక్కన పెట్టి నూతనంగా రంగంలో అడుగుపెట్టిన వారికి సన్మానాలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. రంగారెడ్డి జిల్లాలో సుదీర్ఘంగా పని చేసినటువంటి సీనియర్ జర్నలిస్టుల సలహాలు సూచనలు పరిగణంలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఏకపక్ష నిర్ణయంతో ఓసి సామాజిక వర్గానికే పెద్ద పీట వేయడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. మహాసభలో ప్రకటించిన కమిటీని వెంటనే రద్దు చేయకపోతే ప్రత్యామ్నాయ మార్గం చూసుకుంటామని ఆయన జిల్లా నాయకత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ లోన్లను సద్వినియోగం చేసుకోండి

- విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ చైర్మన్ పచ్చిపాల మధు



ఖమ్మం : మార్చి13, ( నగర నిజం బ్యూరో): సాంప్రదాయకంగా తమ చేతులతో పనిముట్ల సామాగ్రితో కష్టపడి ఏదో ఒకటి మరొకటి సృష్టించే కోట్లాది విశ్వకర్మలు ఈ దేశ నిర్మాతలు కమ్మరి కుమ్మరి రజకులు స్వర్ణకారులు వడ్రంగులు స్వర్ణకారులు తాపీ మేస్త్రీల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అంద జేయడం కోసం విశ్వకర్మ ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోలని ఖమ్మం రూరల్ లో విశ్వకర్మ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మ సెంటర్ చైర్మన్ పచ్చిపాల మదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుండి విశ్వకర్మ లోన్లకు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న వారికి ఈ సెంటర్లో ట్రైనింగ్ ఇవ్వబడుతుందని ఇప్పటివరకు 1100 మంది వరకు ట్రైనింగ్ ఇచ్చామని అందులో 700 మంది వరకు లక్ష రూపాయలను చేతివృత్తుల వారు లబ్ధిదారులగా ఎంపిక చేసినారని వీరికి బ్యాంకు ద్వారా లక్ష రూపాయలు అందజేయబడిందని, ఈ రుణాన్ని నెల నెల చెల్లించాలని ఆయన చెప్పారు. అదే కాకుండా ఈ లక్ష రూపాయలు ని 18 నెలలు కడితే మరో దాప రెండు లక్షల రుణాలను కేంద్ర ప్రభుత్వంఅందజేస్తుందని అందుకని చేతి వృత్తుల వారు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకొని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అదే కాకుండా ఈరోజు విశ్వకర్మ లోన్ల పై ఎన్ ఎస్ డి సి సభ్యులు ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు లబ్ధిదారుల ఆస్తి వివరాలు తెలుసుకున్నారు మీ వృత్తి ఆదాయం ఎలా ఉంటుందని లబ్ధిదారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ డైరెక్టర్లు సిహెచ్ ప్రణయ్ ఎన్ ఉదయ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఈ బడ్జెట్లోనైనా విద్యా పథకానికి , నిధులు మంజూరు చేస్తారా

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి



ఖమ్మం : మార్చి 13, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం ఈనెల 19న తెలంగాణ అసంబ్లీలో ప్రవేశపెట్టబోవు సర్వతిక బడ్జెట్లో విద్యార్థుల ఫుజురియంబుర్స్మెంట్ , స్కాలర్షిప్స్ , విదేశీ విద్యా పథకానికి దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికి స్కాలర్షిప్లు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమచారి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు . రాష్ట్ర సంక్షేమ పథకాలలో విద్యార్థుల ఫుజురియంబుర్స్మెంట్ , స్కాలర్షిప్స్ పథకం కూడా ప్రదమమైనదని , ప్రపంచ వ్యాప్తంగా దేశాలు , రాష్ట్రాలు , అభివృద్ధి చెందాలి అంటే కేవలం విద్యతోనే సాధ్యం అని , అటువంటి విద్య పేద విద్యార్థులకు అందాలి అంటే గత 3 సవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అన్ని కోరుసుల విద్యార్థులకు ఈ బడ్జెట్లో తప్పకుండా నిధులు కేటాయించ్చాలని , కేబినెట్లో విద్యాశాఖ మంత్రిని నియమించాలని , అలాగే విదేశీ విధ్యాపథకానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల అందరికి , స్కాలర్షిప్ అందజేసి వారి భవిషత్ కు పునాదులు వేయాలన్నారు . ఈ బడ్జెట్లో విద్యా పథకానికి నిధులు మంజూరు చేయకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులుఆర్ కృష్ణయ్య ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నారాయణపేట,మార్చి 13, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం ఎస్సి కమ్యూనిటీ హాల్ దగ్గర పదవ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు దిల్ రాజు ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ ప్యాడ్ల్ పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గూప నర్సిములు,మాజీ ఉపసర్పంచ్ సీమ శివ కుమార్, గడ్డమిది చెన్నయ్య, సీమ ఆంజనేయులు, ప్రశాంత్, రాజు, నర్సిములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి



చౌటుప్పల్ మార్చ్ 13 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తాజా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు , మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ని మణికంఠ కాలనీ, లింగోజిగూడెం, అంకిరెడ్డి గూడెం, పంతంగి, ఆరెగూడెం, కుంట్ల గూడెం, నేలపట్ల గ్రామాలలో 100 కె వి ఏ ,10 ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ ఇతర సమస్యల పరిష్కారం చూపడం జరుగుతుందని అన్నారు. మండలంలోని కాట్రేవు , ధర్మాజీగూడెం, మసీదు గూడెం, లింగోటం, గుండ్లబావి గ్రామాలలో కూడా బిగించడం జరుగుతుందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య ,మాజీ సింగిల్విండో చైర్మన్ వెల్గా రాజశేఖర్ రెడ్డి ,మున్సిపాలిటీ అధ్యక్షులు సురవి నరసింహా గౌడ్, విద్యుత్ శాఖ డి ఈ మల్లికార్జున్,ఏడిఈ పద్మ , ఏ ఈ ,సతీష్, నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్య గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మల్లేష్,ఉదరి నరసింహ, ముద్దం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోషిక నరసింహ, గోషికా రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి,, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం,చెరుకు లింగస్వామి గౌడ్ ,తూర్పునూరి రవి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనందు, బాత రాజు యాదయ్య ,వెల్గ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెమోని గణేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



మహేశ్వరం మార్చ్ 13 (నగరనిజం) : మహేశ్వరం గ్రామానికి చెందిన పల్లెమోని గణేష్ హోటల్ వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందేవాడు, గణేష్ మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన హోటల్ వ్యాపారస్తులు ఇరవై వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని గణేష్ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ అలీ శివ శ్రవణ్ పవన్ బన్వర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి రేసులో పండ్ల సురిటి చంద్రశేఖర్ !?


## అందరి నోట చంద్రశేఖర్ మాట!



నారాయణపేట, మార్చి 13, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేసులో మరికల్ మండల కేంద్రానికి చెందిన పండ్ల చంద్రశేఖర్ పోటీలో ఉన్నట్లు మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు జోరుగా చర్చించుకుంటున్నారు. గతంలో పండ్ల సురిటి చంద్రశేఖర్ టిఆర్ఎస్ మరికల్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేయడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామంలో సురిటి చంద్రశేఖర్ కు టిఆర్ఎస్ పార్టీలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నట్లు మరికల్ మండలంలో పలు గ్రామాలలో జోరుగా చర్చించుకుంటున్నారు. మండల కమిటీ ఎన్నికలు త్వరలోనే నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా టిఆర్ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సురిటి పండ్ల చంద్రశేఖర్ ను మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జోరుగా చర్చించుకుంటున్నారు.

# ఈనెల 15 నుండి ప్రభుత్వ స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య

- ఆధునిక సాంకేతిక సహాయంతో ప్రాథమిక విద్య బలోపేతానికి జిల్లా విద్యాశాఖ చర్యలు
- జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమలు





నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 13 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి కొత్తగా ప్రయోగాలను ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తోంది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రవేశపెట్టాలని నిర్ణయించబడింది.దీని ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా 13 స్కూళ్లలో అమలుకు జిల్లా విద్యాశాఖ అధికారి అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏఐ విద్యా ప్రణాళికను ప్రయోగాత్మకంగా మొదట నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నారు./బిజినపల్లి మండలంలోని వట్టెం ప్రాథమిక పాఠశాల, చారగొండ మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల, కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, కొల్లాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎల్లూరు, ప్రాథమిక పాఠశాల ఎన్మబెట్ల, పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల గండ్రావుపల్లి, ప్రాథమిక పాఠశాల చంద్రకల్, పెంట్లవెల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండూరు, తాడూరు మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతుల్, తెలకపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆలేరు, తిమ్మాజీపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల మారేపల్లి, ప్రాథమిక పాఠశాల చేగుంట, వంగూరు మండలంలోని వంగూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేశారు. ఈ 13 ప్రాథమిక పాఠశాలల్లో 1183 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేకుఎంపిక చేసి ఒక్కో పాఠశాలల్లో 5 నుండి 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. మొత్తం 13 పాఠశాలల్లో 75 కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయం తోపాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు.ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారు.ఏ ఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిను మెరుగుపరచడంలో సహాయపడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో వారి నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీ చేసే స్థాయికి చేరుకుంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిల్లావ్యాప్తంగా మరిన్ని స్కూళ్లలో దీన్ని విస్తరించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.ప్రత్యేక సాఫ్ట్వేర్తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందించి, ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారిని అయిదుగురికి ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి, ఒక్కో బ్యాచ్కు తెలుగు వాచకం, గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవదిలో ఏఐ పాఠాలను బోధించనున్నాం. ఆ విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా? లేదా అని ఏఐ గుర్తించి అర్థం కాకపోతే సరళమైన మార్గంలో అయ్యిందంటే మరికొంత మెరుగైన పద్ధతిలో బోధన అందిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాల ప్రమాణాలను మదింపు చేయడంతో పాటు, మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి వారి నివేదికను రూపొందిస్తామని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE